## విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

పత్రికా ప్రకటన తేది.07-03-2017.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో కార్యశాల నిర్వహణ మరియు తీర్మానం.

ది.08.03.2018వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు అనగ ది.07.03.2018వ తేది విజయవాడ నగర పోలీసులు, కమీషనర్ కార్యాలయంలో ప్రెస్‌ఫర్ ప్రోగ్రస్-టౌమ్ ఈజ్‌నౌ (అభివృద్ధి చెందడానికి సమయం ఆసన్నమైనది) చర్చావేదికను నిర్వహించడం జరిగింది మానవ సమాజ మనుగడకు మూలం మహిళ, సమాజ పురోభివృద్ధి మహిళాభ్యుదయంతోనే సాధ్యం, మహిళ తన అభివృద్ధి కొరకు వేసే ప్రతి అడుగు సమాజాభివృద్ధికి ముందడుగువుతుంది, అటువంటి మహిళ, తన ఆలోచనలలో చైతన్యవంతం కావాలని, వివక్షత, వేధింపులకు గురి కాకుండదని, అణచివేతల బారిన పడకూడదని, సానుకూల వృక్పధంతో జీవిత గమనం సాగించాలని, తాను ఎదుర్కొనే సమస్యలపరిష్కారంలో “చట్టాన్ని“ ప్రభావవంతంగా ఉపయోగించుకోవాలని, “తన కొరకు తాను“ “సమాజం కొరకు తాను“ అన్ని విధాల, అన్ని రంగాలలో సమోన్నతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, “అమె“ వేసే ప్రతి అడుగులో “పోలీస్“ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించేందుకు, “మహిళామిత్ర“ రూపంలో ముందుకు వచ్చి, వారికి భద్రతను, రక్షణను కల్పించాలని, వారిని సర్వతోన్ముఖులను చేయాలని, నిరంతరం చైతన్యవంతులను చేయాలనే, ధృడ సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో “శ్రీమతి చెన్నుపాటి విద్య“ గారు, వారి వాసవ్య మహిళామండలి వారు చిరునవ్వుతో ముందుకు వచ్చి, అందిరితో మమేకంమై, మార్గనిర్దేశకత్వం చేస్తూ, అమూల్య సలహాలనందిస్తూ, మహిళలందరిని ముందుకు నడిపస్తున్నందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదములను తెలియజేస్తూ, ప్రతి మహిళ ఈ మహిళమిత్రలో భాగస్వాములు కావాలని, మహిళా సమస్యల పట్ల తగురీతితో స్పందిచాలని, సాటి మహిళల కొరకు తాను సైతం అంటూ, వేధింపులు వివక్షలు లేని “మహిళా సాధికార“ సమాజం కొరకు కలసి అడుగులు వేయాలని మనసారా కోరుకుంటున్నానని నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్‌గారు అన్నారు.

### చెన్నుపాటి విద్య గారు

విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రయోగాత్మకంగా జనవరి 24, 2017న మహిళా మిత్ర సామాజిక ఉద్యమానికి అంకురార్పణ చేయ్యడానికి మహిళలకు సహకరించి, ప్రోత్సహించిన పోలీసు కమీషనర్ శ్రీ గౌతమ్ సవాంగ్ గారికి మా ప్రతేక అభినందనలు, ఈ మహిళా మిత్ర సామాజిక ఉద్యమాన్ని విజయవాడ కమీషనరేట్ లోని ప్రతి పోలీసు అధికారి తన బాధ్యతగా తీసుకుని విజయవాడ కమీషనరేట్ పరిధిలో ఉన్న ఆడపడుచులకు ప్రోత్సహిస్తొన్నందకు అభినందనలు తెలిపారు. మనం అందరం ఒక నీటి బుడగ లాంటివారం మనం అందరం కలసి ఆడవారి సమస్యలను పరిష్కరించి మగ ఆడ తేడతేకుండా కలసి కట్టుగా ఈ సమస్యను పరిష్కరించాలని, ఎక్కువ మంది విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడి పట్టు పడుచున్నారని వారిని వాసవ్య మహిళామండలి ద్వారా కౌన్సలింగ్ చేసి వారిలో మార్పుతీసుకు వచ్చామని, మహిళామిత్ర పెట్టి నప్పటి నుండి మహిళామండలి సభ్యులు, మహిళా రక్షక్ టీములు వారు ఎవరైనా సమస్య వచ్చిందని సమాచారం రావడంతోనే ముందుగా స్పందించి పరిష్కరించడం జరుగుతుందని, సమాజంలో ప్రతి ఒక్కరు నేను ఏది చేశాను ఏది చేయాలి అని ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ప్రస్తుతం ప్రతి పోలీస్‌స్టేషన్‌లలో చాలా మార్పు వచ్చిందని పోలీస్‌స్టేషన్‌క మహిళలు ధైర్యంగా వెళ్ళుతున్నారని వారి భాదలను చెప్పుకుంటున్నారని, మహిళాబివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ సంస్థలు మరియు ప్రభుత్వేతర సంస్థలు కలసి పని చేస్తేనే ఏదైనా సాదిస్తామని, మహిళా సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది ప్రతి ఒక్కరు మీ యొక్క సలహాలను ఇవ్వాలని, ఇంటికి దీపం ఇల్లాలు దీనికి సమాజం సహకరించాలని తెలియజేశారు.

### శ్రీమతి కీర్తిగారు

పాతకాలంలో స్త్రీలను చాలా తక్కువగా చూసేవారని, ఆ పరి స్థితి నుండి బయటకు రావడానికి మనం ఏమిచేయగలం అని ఇక్కడకు ఇచ్చేసిన ప్రతి ఒక్కరు సలహాలను ఇవ్వాలని, ఇక్కడకు విచ్చేసిన ప్రభుత్వ, ప్రభుత్వఏతన సంస్థలవారు మహిళ సమస్యల పై ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటుదని తమ వంతు సలహాలను ఇవ్వాలని తెలియజేశారు.

### డా॥ సమరం గారు

మహిళలలో ప్రదమంగా ఆత్మ గౌరవాన్ని పెంపొందించుకోవాలని, మహిళ అనే భావన విడనాడి పురుషునితో సమానంగా ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, చదువులో ఆడా మగా అనే తాడాలేకుండా మగవారితో పోటీసడుతున్నారని అన్నారు.

(మిగతాది తరువాత పేజిలో....)

**ఆర్.టి.సి బుకింగ్ క్లర్కు శ్రీమతి భవాని గారు.**

మహిళలు ఆత్మస్థైర్యం పెరగాలంటే ముందుగా అది ప్రధమంగా ఇంటిలోని తల్లి, దండ్రుల నుండి అది అలవడాలని, ఎక్కువ సమస్యలు మహిళలు మగవారి వలన ఎదుర్కంటున్నారని, మహిళామిత్ర, మహిళా రక్షక్ టీములు పెట్టిన తరువాత నేను నేట్ డ్యూటీనుండి అర్ధరాత్రి సమయంలో ధైర్యంగా ఇంటికి వెళ్ళ గలుగుతున్నామని అన్నారు.

**రెండవ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి అపర్ణ గారు.**

సమాజంలో ప్రధమంగా తల్లి దండ్రులు స్కూలులో ఉపాద్యాయుడు విద్యార్ధిని కొట్టితే దిని స్కూలుకు వెళ్ళి నాపిల్లవాడిని ఎందుకు కొట్టారు అని ఆ పిల్లవాడి ముందే అడుగు తున్నారు దీని వలన సమాజంలో విద్యార్ధులకు గౌరవం అనేది లేకుండా పోతుందని అన్నారు.

**వి.ఆర్.సిద్ధార్ధా కళాశాల లెక్చిర్ శ్రీమతి ప్రసున్న గారు.**

సమాజంలో ఎక్కువగా 40-45 సం॥ వారివలను ఎక్కువగా మహిళలకు సమస్యలు వస్తున్నాయని, కళాశాలనుండి విద్యార్ధులు రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్ళుతుంటే మగవారు మీద మీదకు వస్తూ అసభ్యంగా బయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారిలొ మార్పురావాలని అన్నారు.

**మాజీ కార్పోరేటర్ చావా సుదారాణి గారు.**

సమాజంలో 20 సం॥ క్రితం కంటే ప్రస్తుతం చాలా మార్పు వచ్చిందని, పోలీసు వ్యవస్థ ప్రస్తుతం ఒక స్నేహ భావంతో వ్యవహరిస్తున్నారని, విద్యార్ధులకు ప్రధమంగా స్కూలు, కళాశాలలో భాద్యత గురించి వారికి తెలియ చేయాలని, విధ్యార్ధులకు కౌన్సిలింగ్‌లను నిర్వహించుట ద్వారా మార్పుతీసుకు రావాలని అన్నారు.

**ఫిజియో థెరఫిస్ట డా॥ శ్రీమతి సుదీప్తి గారు.**

సమాజంలో మగ ఆడా తేడా లేకుండా ఇద్దరు ఒక్కటే అనేవిదంగా పిల్లలను పెంచాలని ఇది మగ వారిది, ఇది ఆడవారిది అనే భావనను విడనాడి తల్లి దండ్రులు పిల్లను పెంచాలని అన్నారు.

**రాజేంద్రప్రసాద్ సంఘసంస్కర్త.**

1100కు కాల్ చేసి ఫిర్యాదు చేయగా 20 ఫిర్యదులు చేస్తే వాటిలో 9 మాత్రమే పరిష్కరించ బడుతున్నాయలని మిగిలిన ఫిర్యాదు ఎమైతున్నాయో తిలియడంతేదని, దానిపై దృష్టిసారించాలని అన్నారు.

**మజీ మేయర్ శ్రీమతి తాడి శెకుంతల.**

గతంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళాలంటే బయంవేసేదని కాని ప్రస్తుతం చాలా మార్పువచ్చి ధైర్యంగా స్టేషన్‌కు వెళ్ళి వారి సమస్యలను చెప్పుకుంటున్నారని అన్నారు.

**మాజీమేయర్ శ్రీమతి రత్నబిందు.**

ప్రాధమిక పాతశాల దశ నుండి కళాశాల వరకు పాఠ్యాంశాలలో మహిళ ప్రాముఖ్యత పట్ల అవగాహనకు ప్రాముఖ్యత ఇవ్వాలి అన్నారు.

**స్టెల్లా కాలేజ్ లెక్చరర్ శ్రీమతి సత్య గారు.**

విద్యార్ధులు చదువుతోపాడు సమాజంలో మంచిని నేరుచకోవాలని మహిళల పట్ల గౌరవాన్ని కల్గి ఉండాలని పురుషులతో సమానంగా మహిళలను చూడాలని అన్నారు.

**ఆంద్రప్రదేశ్ సోషల్ వెల్‌ఫేర్ ప్రోజెక్ట డైరెక్టర్ శ్రీమతి పద్మజా గారు.**

ఫ్మామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లను పెంచాలని కోరారు.

పై జరిగిన కార్యక్రమం అనంతరం జరిగిన చర్చ పై ఈ క్రింది తీర్మానం చేయడం జరిగింది.

**అక్కడకు విచ్చేసిన వారితో ప్రతిజ్ఞపూని ఒక తీర్మానం**

1. మహిళలను మీడియాలో గౌరవప్రదంగాను, హుదాగాను మన సంస్కృతికనుగుణంగా చిత్రీకరించాలి.
2. ప్రాధమిక పాతశాల దశ నుండి కళాశాల మరకు పాఠ్యాంశాలలో మహిళా ప్రాముఖ్యత పట్ల అవగాహనకు ప్రాముఖ్యత ఇవ్వాలి.
3. అన్ని ప్రభ్యు అంశాలలోను మహిళా సాధికారత దిశగా ప్రస్పుటమైన విధానాలు ఉండాలి.
4. మహిళా, ప్రయోజనాలు కోసము అందరం సంఘటితమైన కలిసి కట్టుగా గట్టిగా పనిచేయాలి.
5.మనమందరం కలిసి సమాజంలోని మహిళలలో ఆత్మవిశ్వాసము, ధైర్యము పెంపొందించి సవాళ్ళను ఎదుర్కొంటూ హుందాగా జీవించటానికి మహిళామిత్ర వాతవరణాన్ని నెలకొల్పడానికి కృషిచేయాలి అని తీర్మానించేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు డైల్ 100కు కాల్ చేసి చెప్పిన 6 నిమషాలలో పోలీసు వారు మీముందుకు వచ్చి ఉంటారని తెలియచేశారు.